

వివరాలు మెయిన్‌లో

## పూర్వ విద్యార్థులే పాఠశాలకు ఆస్తి


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 28 సెప్టెంబరు , 2026 | పేజీలు : 6


# అర్హులందరికీ ప్రభుత్వ సాయం

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
### పేదలకు కొండంత అండ
### నియోజకవర్గంలో రూ.21.62 కోట్ల విలువైన చెక్కులు పంపిణీ

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తీవ్ర అనారోగ్యంతో, అపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ అనారోగ్య సమస్యలతో కార్పోరేట్, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధితులకు మంజూరైన సిఎం ఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన ఆదివారం లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని 8 మండలాలకు చెందిన మొత్తం 5319 మంది బాధితులకు దాదాపు రూ.21.62 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అనారోగ్య బారినపడి ఆర్థికంగా చితికిపోయిన పేద కుటుంబాలను ఆదుకోవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. గతంలో ఎన్నడులేని విధంగా రికార్డు స్థాయిలో సిఎంఆర్‌ఎఫ్ నిధులను మంజూరు చేయించి బాధితులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వైద్య ఖర్చుల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూస్తున్నామని, ఎవరు ఆధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఇప్పటి వరకు 5319 కుటుంబాలకు ఏకంగా రూ.21.62 కోట్ల మేర ఆర్థికసాయం అందడం నియోజకవర్గ చరిత్రలోనే ప్రత్యేకమని పేర్కొన్నారు.




**ప్రజా సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యం**

ప్రజారోగ్య పరిరక్షణతో పాటు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌళిక వసతుల కల్పన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. ఆపదలో ఉన్న వారికి ఎల్లప్పుడు తన సహకారం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. సహాయం అందుకున్న లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు తమ కష్టకాలంలో ఇంతటి భారీ మొత్తంలో ఆర్థిక సాయం అందించి అందుకున్నందుకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్, జిల్లా ఎస్‌పి కె.నర్సింహా, రాష్ట్ర పెరిక కార్పోరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ హరిసింగ్, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్, ఎఎంసి రాధికదేశ్‌ముఖ్, గ్రంధాలయ చైర్మన్ బచ్చురామారావు, తహసిల్దార్ కవిత, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 17వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆత్మీయ పలకరింపులు

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద మునుగోడు నియోజకవర్గంలో ఏ ఒక్కరు కూడా కంటి సమస్యలతో బాదపడొద్దనే సదుద్దేశంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు నియోజకవర్గ వ్యాప్తంగా మంచి స్పందన వస్తోంది..ఇప్పటి వరకు 16 ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 12306 మందికి కంటి పరీక్షలు చేయించి 2673 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేసి, 5522 మందికి కండ్ల జోళ్లు పంపిణీ చేశారు. 17వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. మొత్తం 5 కౌంటర్లలో కండ్లను పరీక్షించుకుంటున్న వృద్దులను , మహిళలను ఆత్మీయంగా పలకరిస్తూ వైద్య శిబిరం జరుగుతున్నతీరును పరిశీలించారు. ఆపరేషన్లకు ఎంపికైన వుద్దులను వృద్ధ మహిళలను ఆత్మీయంగా పలకరిస్తూ నేనున్నానని భరోసా ఇచ్చారు. 976 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 183 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు. వీరిలో 111 మందిని వెంటనే హైదరాబాద్ లోని శంకరా కంటి ఆసుపత్రికి పంపించారు.



# మండుతున్న ఎండలు.. ఎండిపోతున్న పంటలు

**ప్రజాపక్షం/నాంపల్లి :** వానాకాలం వచ్చిందంటే పచ్చని పంట పొలాలతో కళకళలాడాల్సిన గ్రామీణ ప్రాంతాలు ప్రస్తుతం భిన్న పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ఒకవైపు మండుతున్న ఎండలు..మరోవైపు భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతుండటంతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఎల్ నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడం, ఎండల తీవ్రత పెరగడం, సాగునీటి వనరుల్లో నిల్వాలు తగ్గడంతో పంటలకు సరిపడా నీరు అందక ఎండిపోతున్న పరిస్థితి నెలకొంది. తొలకరి వర్షాలతో విత్తనాలు వేసిన రైతులు పంటలు చేతికొస్తాయని ఆశించినా,ఆతర్వాత వర్షాలు ముఖం చాటేయడం,ఉష్ణోగ్రతలు పెరగడంతో భూమిలో తేమ తగ్గి మొక్కలు వాడిపోతున్నాయి.గత కొంతకాలంగా బోర్లు, బావులపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులకు నీటి మట్టాలు పడిపోవడం పెద్ద సమస్యగా మారింది. ఉన్న నీటిని పంటలకు అందించేందుకు అదనపు ఖర్చులు భరిస్తూ మోటార్లు నడుపుతుండటంతో విద్యుత్ ఖర్చు, సాగు



పెట్టుబడులు పెరిగి ఆర్థిక భారం పెరుగుతోంది. విత్తనాలు, ఎరువులు, పురుగు మందు లు, కూలీల ఖర్చులన్నీ పెట్టిన తర్వాత చివరి దశలో నీటి కొరత ఎదురవడం తీవ్ర నష్టానికి దారితీస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకటి రెండు మంచి వర్షాలు కురిసి భూమిలో తేమ పెరిగితే ఎండిపోతున్న పంటలకు ఉపశమనం లభిస్తుందని, చెరువులు, కుంటలు నిండి భూగర్భ జలాలు పెరిగితే వరి పంటలకు ఆసరా ఉంటుందని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. పంటల పరిస్థితిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి సూచనలు ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులను కోరుతున్నారు.

# ఉద్యమకారుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం

### ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** అమరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాట ఫలితంగానే స్వరాష్ట్ర కల నెరవేరిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఫంక్షన్ హాల్లో 'తెలంగాణ ఉద్యమకారుల ఫోరం' 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా ముందుగా తెలంగాణ సిద్ధాంతకర్త, జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి బీర్ల అయిలయ్య ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేశారని, ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటడంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉద్యమకారులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో తెలంగాణ ఉద్యమ నాయకులు గాదె ఇన్నయ్య, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్, కాంగ్రెస్ జిల్లా నాయకురాలు నీలం పద్మతో పాటు పలువురు ఉద్యమకారులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## చిన్నారుల క్రీడా నైపుణ్యానికి క్రికెట్ అకాడమీలు ఎంతో ఉపకరిస్తాయి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** చిన్నారుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు క్రికెట్ అకాడమీలు ఎంతో దోహదపడుతాయని 16వ వార్డు కౌన్సిలర్ షేక్ జహీర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ.ఎస్.వి క్రికెట్ అకాడమిని వారు ప్రారంభించి మాట్లాడారు. క్రికెట్ శిక్షణతో క్రీడాకారులు పట్టణ, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించగలుగుతారని అన్నారు. చిన్నారుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు అకాడమీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ధరావత్ వీరన్న నాయక్, కోచ్ శ్రీనివాస్, డి. వెంకన్న, మారం వెంకట్‌రెడ్డి, బద్రు నాయక్, ఉపేందర్, నాగరాజు పాల్గొన్నారు.

## 43వ రోజుకు చేరిన బుల్లెట్ ట్రైన్ రిలే నిరాహార దీక్షలు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం 43వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలో మేరు సంఘం కులస్తులు దీక్షలో కూర్చోగా దీక్షకు పలువురు సంఘీభావం తెలిపి మాట్లాడారు. బుల్లెట్ ట్రైన్ సాధన కోసం నిర్వహించే ఉద్యమ కార్యాచరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బుల్లెట్ ట్రైన్ రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దీక్షలో పట్టణ మేరు సంఘం అధ్యక్షులు మునగాల సతీష్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు రేణిగుంట్ల నరేందర్, నాయకులు గట్ల రమాశంకర్, కర్నె ఉపేందర్, తెంబరేణి కృష్ణ, గట్ల వర్షమ్మ, మునగాల సరస్వతి, పద్మావతి తదితరులు కూర్చున్నారు.

## శోభాయాత్రతో ముగిసిన శ్రీరామ హృదయం కలశపూజ

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో సుమారు 45 రోజుల పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నిర్వహించిన శ్రీరామ హృదయం కలశపూజా కార్యక్రమం ఆదివారం శోభాయాత్రతో ముగిసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వివిధ గ్రామాల్లో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి వారి తిరునక్షత్ర వేడుకల్లో భాగంగా నిర్వహించిన కలశపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి శ్రీవేణుగోపాల స్వామి దేవస్థానం వరకు శ్రీరామ జయరామ జయ జయ రామ నామస్మరణతో శోభాయాత్ర సాగింది. నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, మురళీధరాచార్యులు, ఉమ్మడి నల్లగొండ జిల్లాల వికాస తరంగిణి బాధ్యులు పాల్గొన్నారు.



## దసరా ఉత్సవాల వేడుకలను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే దసరా ఉత్సవాల్లో పట్టణ ప్రజలందరూ విశేషంగా పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవ సమితి అధ్యక్షులు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ క్యాంప్ గ్రౌండ్‌లో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రాబోయే విజయదశమి దసరా ఉత్సవాలకు సంబంధించి భూమి పూజ, ధ్వజారోహణ కార్యక్రమాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా పట్టణంలో విజయదశమి పండుగను ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జమ్మి పూజ, రావణాసుర దహనం, ప్రత్యేక ఆకర్షణగా బాణసంచా కాల్పుల ప్రదర్శన ఏర్పాటు చేసి పట్టణ ప్రజలకు హిందూ ధర్మాన్ని, సోదరభావాన్ని పెంపొందించేలా కార్యక్రమాలు చేపడుతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శ్రీశైలం, మిల్లర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రేపాల పురుషోత్తం రెడ్డి, ఉపాధ్యక్షులు చిలుకూరి శ్యామ్, మిల్లర్స్ కోశాధికారి గందే రాము, మర్ల శ్రీధర్, గుండా నాగరాజు, ఉప్పల లక్ష్మారెడ్డి, చిల్లంచర్ల అభి, చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల నివారణ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పరిసరాల పరిశుభ్రతను పాటిస్తేనే ప్రాణాంతక వ్యాధులను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఎన్‌వీఆర్ ఫౌండేషన్ చైర్మన్, 17వ వార్డు కౌన్సిలర్ నూకల కవిత వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని జిజేసి గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ శ్రమదాన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్నెబోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణకాంత్ నాయక్‌లతో కలిసి కౌన్సిలర్ నూకల కవిత జిజేసి గ్రౌండ్ పరిసరాలను శుభ్రం చేసి, మైదానానికి వచ్చే క్రీడాకారులు, వాకర్లకు పరిశుభ్రత ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్వయంగా శ్రమదానంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైనాన్స్ అకౌంట్ ఆఫీసర్ బాలాజీనాయక్, ఎమ్ఈఓ వెంకన్న నాయక్, వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జానకిరామ్‌రెడ్డి, కార్యదర్శులు పులి శ్రీనివాస్ గౌడ్, నామ రత్నకుమార్, డైరెక్టర్లు సత్యనారాయణ, సక్రాంనాయక్, డాక్టర్ మునీర్, సత్యం, మహేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాధి రాజేశ్వరి, సైదులు, వాకర్ సభ్యులు హేమ్లు నాయక్, అనిల్, నాగు నాయక్, శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజె చండూరు మండల నూతన అధ్యక్షుడుగా కార్నాటి వెంకటేశం

### మండల ప్రధానకార్యదర్శిగా ఆడెపు శంకర్ , కోశాధికారిగా నారబత్తుల రవీంద్రాచారి



**ప్రజాపక్షం/చండూరు:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యుజె) చండూరు మండల నూతన అధ్యక్షుడుగా కర్నాటి వెంకటేశం శనివారం చండూరులో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మండల ప్రధాన కార్యదర్శిగా ఆడెపు శంకర్ , కోశాధికారిగా నారబత్తుల రవీంద్రాచారి ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన జిల్లా నాయకత్వానికి కర్నాటి వెంకటేశం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన టియుడ్యుజె జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న , జిల్లా సహాయ కార్యదర్శులు కేసాని శ్రీధర్ రెడ్డి , మొగుదాల వెంకటేశం , ఎజాస్ , రాపోలు ప్రభాకర్ , నటవ కృష్ణారావు కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కర్నాటి వెంకటేశం మాట్లాడుతూ చండూరు మండలంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎరుకల వంశీకృష్ణ , మాదగోని శ్రీనివాసులు ,నల్ల స్వామి , బొల్లం పరమేష్ , గంట శ్రీనివాసులు , సంగెపు మల్లేశం , సంగెపు మల్లికార్జున్ , జక్కలి నాగరాజు,మాదగోని ఆంజనేయులు,ఆవుల శేఖర్ , దోటి లింగస్వామి ,రవి తదితరులు పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి

**ప్రజాపక్షం/నకిరేకల్:** శాలిగౌరారం మండలం భైరవుని బండ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, నకిరేకల్ మండల కార్యదర్శి గుడుగుంట్ల బుచ్చిరాములు గౌడ్ డిమాండ్ చేశారు.ఈ నెల 24న గురువారం రాత్రి గ్రామ పంచాయతీ వెనుక భాగంలో ఉన్న కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం కార్యాలయ ఆవరణలోని పాపన్న విగ్రహాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేశారని



వారు పేర్కొన్నారు. అనుమతి లేకుండా కార్యాలయ పహారీ గోడ దూకి,విద్యుత్ కనెక్షన్ తీసుకుని,మద్యం మత్తులో ఈ దుశ్చర్యకు ఒడిగట్టినట్లు తెలిపారు.చారిత్రక వీరుడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని తక్షణమే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు.



## యాదగిరిగుట్ట రాష్ట్ర సదస్సుకు తరలివెళ్లిన ఉద్యమకారులు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను ప్రభుత్వం తక్షణమే గుర్తించి తగిన న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు మాలోతు దశరథనాయక్, బంటు వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణం నుంచి ఉద్యమకారులు భారీగా తరలివెళ్లారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం ఆవిర్భవించి తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఉమ్మడి నల్గొండ జిల్లాలోని యాదగిరిగుట్టలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సదస్సుకు నాయకులు, కార్యకర్తలు ప్రయాణమయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ఎర్రబెల్లి దుర్గయ్య, కుమ్మరికుంట్ల సుధాకర్, గదగోని మహేష్, మహమూద్, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు భద్రతపై ఆందోళనకరం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును రక్షించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) తీరుపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ అన్నారు.ఆదివారం నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఓటర్ల జాబితాను రూపకల్పన చేసే సాంకేతిక వ్యవస్థలో వస్తున్న లోపాలు, అధికారుల నిర్ణయాలు అమలుకాకపోవడంపై ఈసీఐ ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.గోవాలో 97 మంది ఓటర్ల హక్కుల తొలగింపు వ్యవహారమే దీనికి ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు.అర్హుడైన ఒక్క ఓటరు కూడా తన హక్కును కోల్పోకూడదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సిహెచ్.రాజశేఖర్ గౌడ్,ఎన్.మహేష్, నాగరాజు,శివ,రవి,మధు,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## 9వ షెడ్యూల్‌లో 16వ కాలం తొలగింపు దుర్మార్గం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్రంలో 9వ షెడ్యూల్‌లో ఉన్న 16వ కాలాన్ని తొలగించడం ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాలకు తీరని అన్యాయం జరిగిందని తెలుగుదేశం పార్టీ నాయకుడు పోగుల సైదులుగౌడ్ ఆరోపించారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో ఆయన మాట్లాడారు. 1951 సాయుధ పోరాట విరమణ అనంతరం 1938 ప్రాంతంలో భూములకు సరిగా పన్నులు చెల్లించలేక పోవడంతో పేదల భూములన్నీ భూస్వాముల చేతుల్లోకి వెళ్లాయని తెలిపారు. భూములు లేక పేదలు, సామాన్యులు పటేల్, పట్వారీ వ్యవస్థ కింద వెట్టిచాకిరీ చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.నాడు ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పటేల్, పట్వారీ వ్యవస్థలను ఒక్క కలం పోటుతో రద్దు చేసి బడుగు బలహీన వర్గాలకు విముక్తి ప్రసాదించారని చెప్పారు. అనంతరం చంద్రబాబు నాయుడు హయాంలో గ్రామసభలు నిర్వహించి అనేక భూ సమస్యలను పరిష్కరించడంతో పాటు వన సంరక్షణ సమితుల ద్వారా అడవులను కాపాడారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూస్వాములకు కొమ్ముకాసేందుకే 9వ షెడ్యూల్‌లోని కాలం నెంబర్ 16ను తొలగించారని విమర్శించారు. అసైన్డ్, వక్ఫ్, దేవాలయాల ప్రభుత్వ భూములను రక్షించడానికే 22ఎ నిబంధనను తెచ్చారని వివరించారు.ప్రస్తుతం చెరువులు, కుంటలు, ప్రభుత్వ, భూదాన్ భూములు అక్రమంగా కబ్జాలకు గురయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపసంహరించుకోవాలి

**ప్రజాపక్షం/చండూరు:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంఘ పరివార్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన చండూరులో మాట్లాడుతూ శుక్రవారం రాత్రి కేరళలో జరిగిన కార్యక్రమంలో గాంధీ పరివార్ సంఘ పరివార్ మధ్య పోరాటంగా రాజకీయ పరిస్థితిని అభివర్ణిస్తూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ విమర్శల స్థాయిని దాటి దేశంకోసం పనిచేస్తున్న లక్షలాది మంది కార్యకర్తల భావజాలాన్ని కించపర్చేలా ఉన్నందున సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రఘు , ఆస్కాని శ్రీను పాల్గొన్నారు.

# గడ్డమీది యాదగిరిగౌడ్ మరణం బాధాకరం



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డమీది యాదగిరి గౌడ్ మరణం బాధాకరం అని ఆలేరు మాజీ ఎంఎల్ఏ గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం యాదగిరిగౌడ్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో సర్పంచ్ గడ్డమీది మహోదయ్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇన్‌ఛార్జిగా మేళ్లచెరువు ముక్కంటి నియామకం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జిగా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు మేళ్లచెరువు ముక్కంటిని నియమించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ అదేశాల మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతబాబు మాదిగ ఆధ్వర్యంలో నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముక్కంటి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన కమిటిలు వేసి బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు మేడి పాపయ్య, చింతబాబుమాదిగ, పల్లేటి లక్ష్మణ్, కేదాసి మోహన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కునుకు జానయ్య, మర్రికంటి అంబేద్కర్, రావూరి విజయభాస్కర్, సైదులు, గుడపూరి ఉపేందర్, మిద్దె వెంకన్న, పెంటయ్య, నాగరాజు పాల్గొన్నారు.



# ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : ఎస్ఎస్ కరాటే అండ్ జిమ్నాస్టిక్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం నల్లగొండలో తెలంగాణ స్టేట్ షోటోఖాన్ కరాటే వారియర్ కప్ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు.అనంతరం ఆయ నమాట్లాడుతూ కరాటే కేవలం క్రీడ మాత్రమే కాదని, ఆత్మరక్షణతో పాటు ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే గొప్ప మార్షల్ ఆర్ట్ అని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ముఖ్యంగా బాలికలు విద్యార్థి దశ నుంచే కరాటే వంటి ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. కరాటే సాధన ద్వారా విద్యార్థుల్లో ధైర్యం, ఏకాగ్రత, శారీరక దృఢత్వంతో పాటు క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందని తెలిపారు.ఈ ఛాంపియన్‌షిప్‌కు ఎస్ఎస్ కరాటే అకాడమీ ఆర్గనైజర్ శ్రీధర్ సాగర్, నిర్వాహకుడిగా వ్యవహరించగా,గుమ్మల మోహన్ రెడ్డి, నర్సిరెడ్డి, కరాటే జిల్లా అధ్యక్షులు కే.నగేష్ గౌడ్,జిల్లా కార్యదర్శినాగార్జున,అబ్జర్వర్‌లు స్టేట్ చీఫ్ రాపోలు సుదర్శన్ కరాటే మాస్టర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు,నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వ్యాపారవేత్త, లయన్స్ ఐ హాస్పటల్ అధ్యక్షుడు మీలా మహదేవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ లయన్స్ ఐ హాస్పటల్‌లో మలక్‌పేట యశోద హాస్పటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ఉచిత వైద్య శిభిరాన్ని ఆయన ముఖ్య అతిధిగా ప్రారంభించి మాట్లాడారు. కంటి పరీక్షలతో పాటు షుగర్, బిపి, 2డి ఇకో, ఈసిజి, లిపిడ్ ప్రొఫైల్, గుండె, స్త్రీ, ఎముకలు, రక్తనాళాలు, సాధారణ వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కె.వి.ప్రసాద్, వైస్ గవర్నర్లు కోడె సతీష్, గుడిపూడి వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది, కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, సెక్రటరీ పెండెం చంద్రశేఖర్, ట్రెజరర్ సి.హెచ్. శ్రీనివాస్‌రెడ్డి, మిర్యాల సుధాకర్, తోట శ్యాంప్రసాద్, రాచర్ల కమలాకర్, యాదగిరి, సైదిరెడ్డి పాల్గొన్నారు.

# మున్నూరు కాపు ట్రస్ట్ నూతన కార్యవర్గం ఎన్నిక





**ప్రజాపక్షం/చివ్వెంల :** మున్నూరు కాపు ట్రస్ట్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ట్రస్ట్ సభ్యులు దురాజ్‌పల్లిలోని ట్రస్ట్ భవన్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ట్రస్ట్ గౌరవ సలహాదారులుగా ఉప్పు శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా మిర్యాల కృష్ణమూర్తి, అధ్యక్షులుగా గాలి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మట్టిపల్లి రాధాకృష్ణ, తోట నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా రామసాని శ్రీనివాస నాయుడు, సహాయ కార్యదర్శులుగా డేగల కృష్ణ, తూతుకు మోహన్ రావు, కోశాధికారిగా పిట్టల వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా పసుపులేటి జనార్ధన్, కట్టబోయిన శ్రీనివాస్, గాలి వెంకటేశ్వర్లు, సోమగాని శేషరత్న ప్రసాద్ (ఎస్ఎస్ఆర్ ప్రసాద్), ఉప్పు రాములు, గాలి (చిన్న) శ్రీనివాస్, కొలిశెట్టి వెంకట కృష్ణారావు, ఎడబోయిన శ్రీనివాస్, గన్నా జానకిరాములు, పసుపులేటి శ్రీనివాస్, గాలి సుధీర్, సకినాల కృష్ణలు ఎన్నికైన వారిలో ఉన్నారు. ట్రస్ట్ ఎన్నికల నిర్వాహణ బాధ్యులుగా పెద్దిరెడ్డి గణేష్, పెద్దిరెడ్డి రాజా, మండారపు దశరథ రామారావులు వ్యవహరించారు. ఈ కమిటి పదవీ కాలం 2026/2028 వరకు 2 సంవత్సరాలు కొనసాగనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ మున్నూరుకాపు కుల అభివృద్ధితోపాటు ట్రస్ట్ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. ఐక్యతతో ముందుకు వెళ్ళి సేవా కార్యక్రమాలు చేపడుతామని స్పష్టం చేశారు.

**ట్రస్ట్ అభివృద్ధి కమిటీ సభ్యులుగా...** ట్రస్ట్ నూతన కార్యవర్గంతోపాటు ట్రస్ట్ అభివృద్ధి కమిటి సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిలో పెద్దిరెడ్డి గణేష్, పెద్దిరెడ్డి రాజా, పందిరి వెంకటేశ్వర మూర్తి, ఉప్పు శ్రీనివాస్, గాలి సాయికిరణ్, బీబీరెడ్డి లక్ష్మయ్య, ఎన్. దశరథ రామారావు, సంగాని రజనీకాంత్ (యుఎస్ఏ), మధుశ్యామ్, మానేపల్లి లక్ష్మయ్య, గాలి వెంకటేశ్వర్లు, గాలి శ్రీనివాస్ (యుఎస్ఏ)లు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల సంఘ, ట్రస్ట్ అభివృద్ధికి సలహాలు సూచనలు ఇచ్చి అభివృద్ధికి తోడ్పడుతామని చెప్పారు.

# సంతపురి సేవలు చిరస్మరణీయం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ ఉద్యమంలో సంతపురి నారాయణరావు సేవలు చిరస్మరణీయమని తెలంగాణ ఉద్యమ జాయింట్ యాక్షన్ కమిటీ నల్గొండ జిల్లా చైర్మన్ జి.వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్థానిక యూటీఎఫ్ భవన్‌లో కవి,రచయిత,తెలంగాణ ఉద్యమకారులు సంతపురి నారాయణరావు సంతాప సభ జరిగింది.ఉనికి సామాజిక సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు బండారు శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉద్యమకారుడిగా సంతపురి నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు.రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ కవిగా నాలుగు దశాబ్దాలకు పూర్వమే పుస్తకాలు వెలువరించిన సంతపురి తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో కోమలి కళా సమితి అధ్యక్షులు బక్క పిచ్చయ్య, కుటుంబ సభ్యులు నళినీ రంజనరావు, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు ఎడ్ల సైదులు, సృజన సాహితీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాగర్ల సత్తయ్య,అనంతుల శంకరయ్య,ఎం.ఎల్.నరసింహారావు,నల్ల నర్సింహ,నర్రా ప్రవీణ్ రెడ్డి,తొర్రకొప్పుల దిలీప్,చిట్టిమల్ల బిక్షం, జిల్లా మహేందర్,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ఎన్నికల కమిషనర్ దిష్టిబొమ్మ దహనం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** దేశంలో ఓటు హక్కు ప్రక్రియను నాశనం చేస్తున్న కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక క్లాక్ టవర్ సెంటర్‌లో ఆయన దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈనిరసనలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి, ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఇన్‌ఛార్జ్ శ్యామ్ చరణ్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర గౌతమి,జిల్లా ఉపాధ్యక్షుడు కోర్ర రామ్ సింగ్,పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కార్పొరేటర్ మామిడి కార్తీక్, కంచర్ల ఆనంద్ రెడ్డి,కె.వి ఆర్ సతీష్,పవన్, రఘుమా రెడ్డి,అజార్,రాము యాదవ్,భానుచందర్ రెడ్డి పాల్గొన్నారు.

# కామారెడ్డి బిసి డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో రజక వృత్తిదారులకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, రజక వృత్తిదారులను ఆదుకోవాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య డిమాండ్ చేశారు.ఆదివారం నల్గొండలోని వి.ఎన్. విజ్ఞాన కేంద్రంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు చెరుకు పెద్దులు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన పైళ్ల ఆశయ్య మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి రజక వృత్తిదారుడికి రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించి లాండ్రీ యూనిట్ల ఏర్పాటుకు స్కీమ్ ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య,చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ చేగోని సీతారాములు,ఐతారాజు యాదయ్య,రుద్రారపు పెద్దులు,బిక్షం, అవనగంటి నరేష్,పాలమాకుల అర్జున్,అక్కెనపల్లి నాగయ్య,నలపరాల సైదులు, చిక్కుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం దేవరకొండ ఖిల్లా దుర్గంలో విద్యార్థులకు దేవకొండ ఖిల్లా ఘనతను వివరించారు. ఈసందర్భంగా అధ్యక్షులు ఎన్‌విటి మాట్లాడుతూ తెలంగాణలోని నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణంలో ఏడు కొండల మధ్య చారిత్రక వైభవంతో విరాజిల్లుతున్న ఒక ప్రసిద్ధ గిరి దుర్గమే దేవరకొండ ఖిల్లా అని కోటను 14వ శతాబ్దంలో రేచర్ల పద్మనాయక వెలమ రాజులు నిర్మించారని, ప్రసిద్ధ మాదనాయుడు పాలనలో ఈ కోట మరింత అభివృద్ధి చెందిందని తెలిపారు. దేవరకొండ ఖిల్లాను పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దాలని ప్రజా ప్రతినిధులు, అధికారులు అందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణకిషోర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, గోపి, అభిరాం, నిరంజన్, మల్లేష్, విద్యార్థులు పాల్గొన్నారు.





## సిపిఐ జిల్లా నాయకుడికి పరామర్శ

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చిలువేరు అంజయ్య ను సిపిఐ ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం పరామర్శించారు. ఇటీవల కంటి చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న అంజయ్య ను కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు త్వరగా కోలుకొని ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, కే.శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, పట్టణ కార్యదర్శి పల్లె మల్లారెడ్డి, పట్టణ సహాయ కార్యదర్శిలు పందుల యాదగిరి, సింగపంగ మల్లయ్య, పార్టీ నాయకులు ఎర్రోళ్ల లింగయ్య, సింగపంగ రమేష్ పాల్గొన్నారు.

## 12వ తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్ పోటీలకు ఎంపిక



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలంలోని గుజ్జ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గంగాదేవి డేవిడ్ రాజ్ తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. హనుమకొండలో ఈనెల 26 27 తేదీల్లో జరిగే అథ్లెటిక్స్ 600 మీటర్స్, 60 మీటర్ల పోటీలలో పాల్గొననున్నారు. పాఠశాల నుండి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన డేవిడ్ రాజును పాఠశాల ప్రధానోపా ధ్యాయు లు అశోక్, గ్రామ సర్పంచ్ ఎర్ర కవిత సైదులు, ఏఏపీసీ చైర్మన్ కే.సుమలత, పిఈటి సీనయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. 27మునగాల06

## కలెక్టర్‌ను కలిసిన తెలంగాణ గిరిజన శక్తి నియోజకవర్గ అధ్యక్షులు అంజినాయక్

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్‌ను ఆదివారం తెలంగాణ గిరిజన శక్తి నియోజకవర్గ అధ్యక్షులు గుగులోతు అంజినాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని కల్మల్ చెర్వు గ్రామంలో ప్రభుత్వ పశువైద్యశాలలో చాల కాలంగా డాక్టర్ లేకపోవడంతో రైతులు, పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్‌కు వివరించారు. వెంటనే శాశ్వత పశువైద్యాధికారిని నియమించి ఆసుపత్రిలో మందులు, సౌకర్యాలు కల్పించాలని వినతి పత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిశీలించి వీలైనంత త్వరగా డాక్టర్‌ను నియమిస్తానని హామీ ఇచ్చారని అంజినాయక్ తెలిపారు.



# సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ నిర్మాణానికి వినతి



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలంలోని జనగాం గ్రామం పరిధిలో గతంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన కాలనీలో మౌలిక వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నామని, సీసీ రోడ్లు, ఇంటర్ డ్రైనేజ్, లేక వర్షాకాలంలో మోకాళ్ళ లోతు బుర్ధత్వం రాకపోకలు పూర్తిగా స్తంభించిపోతున్నాయని సిసి రోడ్లు అండర్ డ్రైనేజ్ నిర్మాణం చేయించాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకు వినతి పత్రం అందజేశారు. అండర్ డ్రైనేజ్ లేకపోవడంతో ఇళ్ల నుంచి వెలుపడే మురుగునీరు బయటకు పోయే మార్గం లేక వీధుల్లోనే నిలిచి దుర్వాసనతో పాటు దోమలు చేరి డెంగ్యూ మలేరియా వంటి అంటువ్యాధులు బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ నిర్మాణం కై తన నిధుల నుంచి నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనగాం సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బైకని రాజు, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కొండూరు రవితేజ, కురుమిద్ద రవి తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘాలలో క్యాష్ క్రెడిట్‌ను మాఫీ చేయాలి



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చేనేత సహకార సంఘాలలో క్యాష్ క్రెడిట్‌ను మాఫీ చేయాలని చేనేత సహకార సంఘాలలో నిలువ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత కార్మికులకు పని కల్పించాలని చేనేత సహకార సంఘం అధ్యక్షుడు చిలుకూరి శ్రీనివాస్ అన్నారు. సంఘ 51వ సాధారణ 55వ వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సంఘాలకు క్యాష్ క్రెడిట్ మాఫీ చేయాలని కోరారు. నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత చేనేత రంగం గొప్ప రంగమని తెలిపారు తమ బ్యాంకు ద్వారా చేనేత కార్మికులకు అన్ని విధాలుగా సహాయపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు సురేపల్లి జనార్ధన్ మార్కండేశ్వర దేవాలయం అధ్యక్షుడు సురపల్లి కుచేల్, సంఘ ఉపాధ్యక్షులు పగిడిమర్రి విష్ణు, కోశాధికారి సమిశెట్టి అనంత, కార్యవర్గ సభ్యులు మేకని యాదగిరి, వంగరి రఘు, గోశిక స్వామి సూరపల్లి రాములు, దువ్వ విజయలక్ష్మి, మేనేజర్ ఇడం వెంకటేశం, చేనేత కార్మికులు పారిశ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్‌పహాడ్ మండల ఉత్తమ ఉపాధ్యాయుల జాబితా విడుదల



**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** దేవాలయాల విషయంలో కూచిపూడి మాజీ సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడుపై చేసిన ఆరోపణలు అవాస్తవమని కూచిపూడి గ్రామ దేవాలయాల నిర్వాహకులు కందికొండ సాయిబాబు స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని కూచిపూడి గ్రామంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూచిపూడి గ్రామంలో నూతనంగా నిర్మాణ దశలో ఉన్న దేవాలయాలు గత రెండు సంవత్సరాలుగా నిర్మాణ పనులు నిలిచిపోవడం జరిగిందన్నారు. అందుకు ప్రధాన కారణం అంతరగంగా వాగుపై పట్టాదారులైన శెట్టి వారి వంశస్థుల అనుమతి లేకుండా అక్రమంగా నిర్మాణం చేస్తున్న బ్రిడ్జిని మాజీ సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు, వారి వంశస్తులు అడ్డుకోవడం జరిగింది. ఆ సందర్భంగా మాజీ సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు, వారి వంశస్థులు దేవాలయాల నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని వారిపై అసత్య ఆరోపణలు చేయడంతోపాటు ఈ విషయాన్ని నేను స్వయంగా సోషల్ మీడియాలో షేర్ చేయడం జరిగిందన్నారు. కానీ నేను నా తప్పును తెలుసుకుని ఆత్మపరిశీలన చేసుకుని స్థలం వితరణ చేసిన వారిపట్ల దురుసుగా ప్రవర్తించడం, అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గమని భావించి ఎవరి ఒత్తిడి ప్రోద్బలం లేకుండా నా ఆత్మ సాక్షిగా గ్రామ పెద్దలు, మీడియా సమక్షంలో నా తప్పుని ఒప్పుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ అండ

**ప్రజాపక్షం/నకిరేకల్:** స్నేహితుడి కుటుంబం ఆపదలో ఉందని తెలిసి కానిస్టేబుల్ సత్యనారాయణ మానవత్వంతో అండగా నిలిచారు. సిద్దిపేట జిల్లా జైదేపూర్ మండలం గొల్లపల్లికి చెందిన ఆయన స్నేహితుడు నాచారం భాస్కర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు.దీంతో భాస్కర్ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. ఆయనకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.విషయం తెలుసుకున్న కానిస్టేబుల్ సత్యనారాయణ ఆ కుటుంబానికి ఆర్థిక భరో సా కల్పించేందుకు ముందుకొచ్చారు. ఇద్దరు ఆడపిల్లల పేరిట రూ.50 వేలతో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు.



## సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యువజన మండల అధ్యక్షుడిగా రాజు గౌడ్

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** జిల్లా కేంద్రంలో నిర్వహించిన సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు కప్పల రవి కుమార్ గౌడ్, ఆత్మకూరు మండల అధ్యక్షులుగా రాఘవాపురం గ్రామానికి చెందిన ఎరుకల ఈశ్వరయ్య గౌడ్, ఎరుకల రాజు గౌడ్‌ను మండల యువజన సంఘం అధ్యక్షులు నియమిస్తూ నియామక పత్రం అందజేశారు.





## జస్ట్ బేక్ బేకరీని ప్రారంభం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలోని వీటీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన జస్ట్ బేక్ బేకరీని ఆదివారం మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌లు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జస్ట్ బేక్ బేకరీలో నాణ్యతతో కూడిన బర్త్‌డే కేకులు, ఐస్‌క్రీమ్‌లు, బిస్కెట్లు, కేక్ పేస్ట్రీలు,బేకరీ ఉత్పత్తులు,స్నాక్స్ అందుబాటులో ఉంచడం అభినందనీయమన్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా వివిధ రకాల రుచులు,డిజైన్లలో కేకులు అందించడం ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు.బేకరీలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, నాణ్యమైన పదార్థాలతో తాజా ఆహార ఉత్పత్తులను తయారు చేసి వినియోగదారులకు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పుట్టినరోజులు, వివాహాలు, శుభకార్యాలు,ప్రత్యేక వేడుకల కోసం కస్టమర్లకు నచ్చిన డిజైన్లలో కేకులు తయారు చేసే సదుపాయం కూడా అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బేకరీ నిర్వాహకులు పిన్నపురెడ్డి మహిపాల్ రెడ్డి, లతపార్ట్నర్ అరుణ్‌కార్పొరేటర్ రేగట్టే లింగస్వామి గౌడ్,మామిడి కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల్లోకి



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** దేశ ప్రజల అభివృద్ధి కొరకు,కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్‌లు అన్నారు. ఆదివారం తుర్కపల్లి బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని బిగ్ స్క్రీన్ ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తలతో వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, బూత్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, యువత, రైతులు ,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన రామన్నపేట బిజెపి నాయకులు

**ప్రజాపక్షం/రామన్నపేట :** హైదరాబాదులో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నివాసంలో ఆదివారం వారిని కలిసి రామన్నపేట రైల్వే స్టేషన్ నందు గతంలో ఆపినటువంటి నారాయణాద్రి,ఫలక్నామ, పల్నాడు రైళ్లని తిరిగి పునరుద్ధరించాలని కోరడం జరిగింది.ఈ విషయమై వారు స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే ఆపే విధంగా చర్య తీసుకుంటానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి,సికింద్రాబాద్ ఇంచార్జ్ వీరెల్లి చంద్రశేఖర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న,స్టేట్ కౌన్సిల్ నెంబర్ వనం అంజయ్య, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ గౌడ్,మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి పాల్గొన్నారు.



# కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్**: నీతి,నిజాయితీగా ముక్కు సూటిగా వ్యవహరిస్తూ న్యాయం,ధర్మం కోసం పోరాడిన గొప్ప యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన ఆదర్శాలను భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని హైదరాబాద్ రోడ్‌లో పాల కేంద్రం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతర్యంతం, తెలంగాణ కోసం పోరాడిన మహనీయుడని, భువనగిరి నుండి శాసనసభ్యుడిగా సేవలందించారన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ వై.అశోక్ రెడ్డి,జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ మామిడి కార్తీక్, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పొట్టబోతుల సత్యనారాయణ, బీసీ జాతీయ నాయకుడు మిర్యాల యాదగిరి,జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు దూకుడు సత్యనారాయణ, డిసిసి అధ్యక్షులు పున్నా కైలాస్ నేపాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** అసమాన త్యాగాలకు ప్రతిరూపం కొండా లక్ష్మణ్‌బాపూజీ అని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. ఆదివారం పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి కార్యక్రమాన్ని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముశం నర్సింహా, చిలకరాజు శ్రీను, కొమ్రాజు వెంకట్, యడవెల్లి అరుణ్, నక్కా రాంబాబు, యరమాద శేఖర్, చంద్రమౌళి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణంలో తెలంగాణ ఉద్యమ నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఆదివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణతో కలిసి పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆయన సేవలను స్మరించుకుని మాట్లాడారు.

**ప్రజాపక్షం/నకిరేకల్** : స్వాతంత్ర్య సమరయోధుడు,తెలంగాణ సిద్ధాంతకర్త శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఆదివారం పట్టణ పద్మశాలి సంఘం చేనేత సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మెయిన్ సెంటర్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ పన్నాల రాఘవ రెడ్డి,పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మూడుదుడ్ల కృష్ణమూర్తి, చేనేత సహకార సంఘం అధ్యక్షులు శ్రీ





బాల్నే వెంకటేశ్వర్లుపాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునుగోడు** : కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సంద ర్భంగా ఆదివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మునుగోడులోని మార్కం డేయ దేవాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిల్క్ సంఘం అధ్యక్షులు చిలువేరు సుదర్శన్, కాటన్ సంఘం కార్యవర్గ సభ్యులు,మార్కండేయ దేవస్థానం అధ్యక్షులు కొంగరి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్**:ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర తొలి, మలి ఉద్యమ నేత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా పట్టణంలో పాల కేంద్రం వద్ద గల ఆయన విగ్రహానికి మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్,సీనియర్ నాయకులు రాపోలు దత్త గణేష్,మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,నగర పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్‌పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/దేవరకొండ**; స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నేత ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి సందర్భంగా ఆదివారం దేవరకొండ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** ః తన మంత్రి పదివిని కూడా తృణప్రాయంగా రాజీనామా చేసిన తొలి తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్ కనిగిరి శ్రీరామ్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాస రావు అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గండూరి రమేష్, నాగుల శ్రీనివాస్, నాయకులు చలమల్ల నరసింహ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :** తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ పగడాల పున్నమ్మ,సర్పంచ్ సలహాదారుడు పగడాల సైదులు యాదవ్ ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ శాగం రాంరెడ్డి, చిదళ్ల లింగయ్య, వన్నెకంటి ముసలయ్య,జంగాల ఏడుకొండలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నాంపల్లి** :తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిప్రదాత,స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ లపంగి యాదయ్య,టీయూడబ్ల్యూజే (ఐజేయూ)నియోజకవర్గ ఉపాధ్యక్షులు కామిశెట్టి యాదయ్య,మండల బీఆర్ఎస్ నాయకులు నాంపల్లి సంజీవ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రామన్నపేట** : ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా చేనేత వృత్తిదారులు, కార్మికులు పద్మశాలీలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో గ్రామచేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో సంఘ కార్యాలయం వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా గట్టుప్పల గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అప్పం లక్ష్మయ్య ఆయన మనవరాలు నిహారిక పుట్టినరోజును పురస్కరించుకొని నిరుపేద వితంతువు మహిళలైన మిర్యాల అంజలి, ఈపూరి సునితలకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం కొండ లక్ష్మణ్ బాపూజీ ట్రస్ట్ కార్యనిర్వాహకులు కొంగరి జానయ్య, చేనేత సహకార సంఘం అధ్యక్షులు మిర్యాల ఉపేందర్ చేతుల మీదుగా అందజేస్తారు.



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు పెండెం జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పెండెం రవి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ రామన్నపేట** : కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను రామన్నపేట మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుదర్శన్,పద్మశాలి సంఘం అధ్యక్షులు ఈడెం శ్రీనివాసరాధా పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడ:** బిఆర్ఎస్ పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె నయీం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాపూజీ విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్య బాబు, కుక్కడపు బాబు, సంపేట ఉపేందర్, షేక్ కరీ ముల్లా, బత్తుల ఉపేందర్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మేళ్లచెరువు**: తెలంగాణ ఉద్యమ సిద్దాంతకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను మేళ్లచెరువులో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మిట్టకోలు సాయికుమార్, సామిలేటి రంగారావు, మామిడి కొండలు, దామెర్ల అంజి పాల్గొన్నారు.

## త్యాగాల చరిత్రలో చెరగని ముద్రకు ఆదరణ కరువు

### బాపూజీ జయంతి రోజున స్మరించుకునే నాథుడే లేకపయే

**ప్రజాపక్షం/నందికొండ** : తెలంగాణ కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి రోజు నామమాత్రంగానైనా గుర్తుకు రాకపోవడం పట్ల తెలంగాణవాదులు,స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పదవులను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహానేతను జయంతి రోజున స్థానికంగా స్మరించుకునే నాథుడే లేకపోవడం దురదృష్టకరమని అంటున్నారు.స్వాతంత్ర్య సమరయోధుడిగా దేశం కోసం పోరాడిన బాపూజీ,అనంతరం తెలంగాణ హక్కుల కోసం జీవితాంతం ఉద్యమించారు.ప్రత్యేక తెలంగాణ కోసం తన రాజకీయ జీవితాన్ని, పదవులను పక్కనపెట్టి చేసిన పోరాటం,త్యాగాలు చరిత్రలో చెరగని ముద్ర వేశాయి.వయసు మీద పడిన సమయంలోనూ తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచారు.అలాంటి మహనీయుడి జయంతి రోజున కనీసం నివాళులర్పించే కార్యక్రమం కూడా స్థానికంగా లేకపోవడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.





## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలంలోని కోతులాపురం గ్రామానికి చెందిన పొట్ట బాలమణికి రూ.26 వేలు, పొట్ట శ్రీనివాస్‌కు రూ.46 వేల విలువగల చెక్కులను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సిఫారసుతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కురుమిద్ద వినోద శ్రీనివాస్, సిపిఐ నాయకులు పొట్ట శంకరయ్య, ప్రశాంత్, గడ్డం యాదయ్య పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘం సర్వసభ్య సమావేశం జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** నేడు జరిగే పోచంపల్లి చేనేత సహకార సంఘం సర్వ సభ్య సమావేశం జయప్రదం చేయాలని ఆ సంఘం అధ్యక్షులు భారత లవకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.70వ వార్షిక 68వ సర్వ సాధారణ మహాసభ, టై అండ్ డై హౌజ్ లో జరిగే సమావేశంలో ముఖ్య అథిధిగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరౌతారు. చేనేత సమస్యలు పరిష్కారం భవిష్యత్ ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపారు.ప్రత్యేక ఆహ్వానితులుగా ఎడి శ్రీనివాస్ రావు ఎండివో,ఎమ్మార్వో సంబంధిత ఈధికారులు పాల్గొంటారని ప్రధాన కార్యదర్శి సూరేపల్లి శ్రీనివాస్ వెల్లడించారు.పెండింగ్ లో ఉన్న చేనేత సమస్యలు సంక్షేమం అభివృద్ధి,కార్మికుల మెరుగైన జీవనోపాధికై ప్రభుత్వం తక్షణ చర్యలు వంటి అంశాలు చర్చించనున్నట్లు పేర్కొన్నారు.డైరెక్టర్స్ ,చేనేత అనుబంధ సంఘం నాయకులు కార్మికులందరు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఉద్యమకారుల తొమ్మిదవ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం/వలిగొండ :** ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం యాదగిరిగుట్టలోని లక్ష్మీ నరసింహస్వామి ఫంక్షన్ హాల్ జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రాంగణంలో ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు సీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, గౌరవ అధ్యక్షులు కళ్లెం లక్ష్మారెడ్డి, ఉద్యమకారులు మండల అధ్యక్షుడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారగోని శ్రీనివాస్ గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు సుదర్శన్ గౌడ్, బత్తిని సహదేవ్ గౌడ్, గంధమల్ల మల్లమ్మ, కొండూరు శ్రీరాములు, నీలమ్మ, సిలుగూరి సత్తిరెడ్డి, బత్తిని రవి, కర్నే కంటే శ్రీనివాస్ చారి, కదిరినేని స్వామి, మల్లం వెంకటేశం, పల్లెల రామచంద్రం, కొండూరు సత్తయ్య, ఎదురుగట్ల యాదగిరి, సందెయ్య తదితరులు పాల్గొన్నారు.



# త్రిపురారం చెరువుకు జలకళ



**ప్రజాపక్షం/త్రిపురారం:** త్రిపురారం చెరువు నిండుకుండలా నిండు కోవడంతో జలకల వచ్చింది. దీంతో భూగర్భ జలా లు పెరగడంతో రైతులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈవానాకాలం సీజన్లో వర్షాలు సకాలంలో లేకపోవడంతో చెరువు పూర్తిగా ఎండిపోయింది. గ్రామంలోని బోరుబావులలో నీళ్లు లేకపోవడంతో గ్రామస్తులు నానా అవస్థలు పడ్డారు. అయితే ఆగస్టు 28న నాగార్జునసాగర్ రిజర్వాయర్ ద్వారా తాగు నీటి అవసరాల నిమిత్తం నీటిని ఎన్ఎస్పి అధికారులు నీటిని విడుదల చేశారు.అయితే గ్రామస్తుల నీటి అవసరాలను తీర్చడానికి త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి ఎలాగైనా చెరువును పూర్తిగా నింపాలనే ఉద్దేశంతో ఎన్ఎస్పి ఎస్సిని,డిఈని,ఏఈని,కలిసి చెరువుల నింపడానికి కావలసిన అనుమతులు తీసుకున్నారు.కానీ సాగర్ నీరు త్రిపురారం చెరువు లోకి రావడానికి కాలువ సౌకర్యం లేదు. దీంతో తన సొంత ఖర్చులతో జెసిబి ని ఏర్పాటుచేసి చెరువులోకి సాగర్ నీరు రావడానికి అవసరమైన చోట కాలువను తవ్వించారు. ఈ కాలువ ద్వార మూడు రోజులు సాగర్ నీటిని చెరువులోకి మళ్ళించి పూర్తిగా నిండుకునేలా పూర్తి చేశారు. చెరువును పూర్తిగా నింపడానికి కృషి చేసిన త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి నీ గ్రామస్తులు మండల ప్రజలు అభినందించారు.దీంతోపాటు త్రిపురారం గ్రామపంచాయతీ తీ వార్డ్ మెంబర్లు చింతకాయల యాదయ్య, నల్లగంటి శివ,కూడా సహకారం అందించినందుకు గ్రామ ప్రజలు అభినందించారు.

# హన్మాపూర్ దళిత యువకులపై దాడి చేసిన పెత్తందారులను తక్షణమే అరెస్టు చేయాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండలం హన్మపురం గ్రామంలో దళిత యువకులను వినాయక నిమజ్జనం సందర్భంగాసెప్టెంబర్ 23న మంగళవారం తెల్లవారుజామున కులం పేరుతో దూషించి దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఆ గ్రామ పెత్తందారులు ఏనుగు రాజశేఖర్ రెడ్డి మహిపాల్ రెడ్డి మరో 10 మందిని తక్షణమే ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు సామాజిక సంఘాల నేతలు పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఆదివారం భువనగిరి మండలం హన్మాపూర్ గ్రామంలో బాధిత దళితులకు అండగా సామాజిక ఉద్యమ నేతలు పర్యటించారు. దాడికి గురైన బండారి మనోజ్, బండారు జస్వంత్ లను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన దళితుల ఆత్మగౌరవ సభకు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ అధ్యక్షత వహించారు. బాధిత దళితులు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, విజ్ఞాన దర్శిని రాష్ట్ర అధ్యక్షులు బొల్లి ఆదామ్ రాజ్, సీనియర్ దళిత ఉద్యమ నాయకుడు బట్టు రామచంద్రయ్య, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సుర్పంగ శివలింగం, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవి వర్ధన్, మాజీ సభ్యులు బర్రె సుదర్శన్, బీఎస్పీ జిల్లా నాయకులు బాసాని మహేందర్, తదితరుల బృందం ఆ గ్రామంలో పర్యటించింది. బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విజ్ఞానదర్శిని రాష్ట్ర అధ్యక్షులు బొల్లి ఆదం రాజ్, పిఎంసి రాష్ట కన్వీనర్ సుర్పంగ శివలింగం, సీనియర్ దళిత నాయకులు బట్టు రామచంద్రయ్య, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవివర్ధన్ బర్రె సుదర్శన్ బీఎస్పీ నాయకులు బాసాని మహేందర్‌లు మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానులేనని రాజ్యాంగంలో పేర్కొన్నప్పటికీ కులం పేరుతో దూషించడం ఏమిటని?ప్రశ్నించారు.

# రేకులగడ్డ అభివృద్ధిలో యువ సర్పంచ్ జలంధర్‌గౌడ్





**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం రేకులగడ్డ గ్రామ సర్పంచ్ జలంధర్‌గౌడ్ ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. గ్రామప్రజల ఏకగ్రీవ మద్దతుతో సర్పంచ్‌గా ఎన్నికైన ఆయన సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ సమస్యల పరిష్కరానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా గ్రామంలో సిసి రోడ్లు, మట్టి రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజిలు, మంచి నీటి సరఫరా ఏర్పాటుతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. మహిళల కోసం నిర్మిస్తున్న మహిళా సంఘం భవనం పనులు ఇప్పటికే 90శాతం పూర్తయిన నేపథ్యంలో మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రేకులగడ్డ గ్రామ అభివృద్ధిలో దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ సహకారంతో ముందుకు వెళుతున్నట్లు అందులో భాగంగా గ్రామం మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లు, పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు, గ్రామ అభివృద్ధి, మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.

సర్పంచ్ జలంధర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలు నాపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఆ నమ్మకాన్ని నిలబెటుకోవడం నాబాధ్యత అని గ్రామంలోని ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంఎల్ఏ బాలునాయక్ సహకారంతో మరిన్ని పనులు చేపట్టి రేకుల గడ్డను ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. వేసవి కాలం సమయంలో గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు, గ్రామంలోని చెట్లకు సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



## లాభాల బాటలో యాదాద్రి కో-ఆపరేటివ్ సొసైటీ

**ప్రజాపక్షం/బీబీనగర్ :** యాదాద్రి కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఖాతాదారులకు సేవలు అందిస్తూ లాభాల బాటలో పయనిస్తుందని చైర్మన్ బచ్చు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వయోవృద్ధుల సంక్షేమ భవనంలో సొసైటీ నాలుగో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బచ్చు శ్రీనివాస్ మాట్లాడుతూ 20.02 డిపాజిట్లతో 2025/2026 సంవత్సరానికి 3228.08 వ్యాపారంతో 1.50 లక్షల లాభాలతో పయనిస్తుందని అన్నారు. రాబోవు రెండు నెలల కాలంలో మేడ్చల్ హైదరాబాద్ జిల్లాలో బ్రాంచీలు ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని భువనగిరి, బీబీనగర్, వలిగొండ, పీర్జాదిగూడ, బ్రాంచీలతో ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. త్వరలోనే మొబైల్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులోనికి రానున్నాయని బ్యాంకు సీఈవో గొల్ల కొండ రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కర్రీపే నర్సింగరావు, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, డైరెక్టర్లు రేఖల అంజయ్య, దూసరి చంద్రశేఖర్, సిద్దుల సోమేశ్వర్, జగన్మోహన్ రెడ్డి, గంధమల్ల రాఘవేందర్, బ్రాంచ్ మేనేజర్లు, విష్ణు రాజు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సదస్సుకు హాజరైన రామన్నపేట ఉద్యమకారులు



**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదగిరిగుట్టలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ రాష్ట్ర ఆవిర్భావ సదస్సుకు ఆదివారం రామన్నపేట మండలానికి చెందిన ఉద్యమకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిసి, సదస్సును విజయవంతం చేశారు. అనంతరం యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని, తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె చాంద్, మండల అధ్యక్షులు నోముల శంకర్, మండల ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య,మండల నాయకులు చిందం లింగయ్య, గడ్డం యాదగిరి,గౌలుసుల ప్రసాద్,మందడి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన ఆశాజ్యోతి కొండాలక్ష్మణ్ బాపూజీ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** తెలంగాణ జాతిపిత ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజి111వ జయంతి సందర్భంగా సహకార సంఘం అధ్యక్షులు భారత లవ కుమార్ ,డైరెక్టర్స్ ఆధవర్యంలో ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, కౌన్సిలర్స్, దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి సూరేపల్లి శ్రీనివాస్ చక్రాల నర్సింహ్మా అంకం పాండు చేనేత కార్మిక సంఘం సహాయ కార్యదర్శి బిట్ల గణేష్ గంజి బసవలింగం నేడు జరిగే పోచంపల్లి చేనేత సహకార సంఘం సర్వ సభ్య సమావేశం జయప్రదం చేయాలని ఆ సంఘం అధ్యక్షులు భారత లవకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా సహకార సంఘం ప్రాంగణంలో బద్రి విశాల్ పన్నలాలల్ పిత్తి ట్రస్టు .సంఘం సంయుక్త ఆధవిర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు.

